# గంజాయి సేవించినా విక్రయించినా అది చాలా పెద్ద నేరమే.

## యువత గంజాయి మత్తులో పడొద్దు:సీఐ రమణమూర్తి





**జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:జూన్ 25:**
గంజాయి సేవించినా విక్రయించినా అది చాలా పెద్ద నేరమేనని,యువత గంజాయి మత్తులో పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి అన్నారు. మంగళవారం పట్టణంలోని బస్ స్టాండ్, ఉత్కూర్ చౌరస్తా తో పాటు రద్దీ ప్రాంతాల్లో లక్షెట్టిపేట పోలీస్ల ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్(గంజాయి, డ్రగ్స్ గుర్తించే ప్రత్యేక శునకం) తో లక్షెట్టిపేట సిఐ, పోలీస్‌సిబ్బంది తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా సిఐ రమణ మూర్తి మాట్లాడుతూ.....గంజాయి సేవించిన, విక్రయించిన అది చాలా పెద్ద నెరమన్నారు. గాంజయి రహిత రాష్ట్రం గా తెలంగాణను ఉంచేందుకు పోలీస్ శాఖ, ప్రభుత్వంప్రత్యేకచర్యలుతీసుకోవడంజరుగుతుంద న్నారు. నేటి నుండి రాత్రి పగలు ప్రత్యేకంగా అనుమానం ఉన్న ప్రాంతాల్లో సోదాలు చేయడం జరుగుతుందన్నారు. గాంజా కేసులో ఒక్కసారి ఇరుక్కుంటే జీవితంలో ముందుకు సాగలేమని ప్రతి ఒక్కరు ఇట్టి విషయాన్ని గమనించి గంజాయి సేవించేవాళ్లు ఉన్నట్లు తెలిసిన, గాంజా సరఫరా చేసే వారి వివరాలు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై గోపతి సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నంగరా బేరి లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా జరుపుల రాజ్ కుమార్ ఎన్నిక,

**జనసముద్రం న్యూస్, భీమారం జూన్ 25:**



నంగారభేరి లంబాడా హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా జరుపుల రాజ్ కుమార్ నాయక్ నియమించినట్టు రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర ఫుల్ సింగ్ నాయక్ తెలిపారు, నూతనంగా నియామకమైన జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని 18 మండలాలలో లంబాడ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయనున్నట్టు నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షునికి రాష్ట్ర కమిటీకి జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు, ఈ కార్యక్రమంలో బానోత్ శ్రీనివాస్, జరుపుల దాసురు నాయక్, గోపి నాయక్, ఏసు కుమార్ నాయక్, దేవేందర్ నాయక్ పాల్గొన్నారు

# టీపీసీసీ ఉపాధ్యక్షురాలుగా నియామక పత్రాన్ని అందుకున్న ఆత్రం సుగుణక్క

**జనసముద్రం న్యూస్ జూన్ 25 (ఖానాపూర్ నియోజక వర్గం)**




హైదరాబాద్: గాంధీ భవన్ లో మంగళవారం టీపీసీసీ నూతన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమావేశం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్కకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలుగా నియామక పత్రాన్ని అందించారు.అనంతరం సుగుణక్క మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న నాకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని,అప్పటి నుంచి అధిష్టానం తనకు అండగా ఉంటుందని తెలిపారు.ఇటీవల 'సంవిధాన్ బచావో ప్రోగ్రామ్' రాష్ట్ర కమిటీలో చోటు లభించిందని, ఇప్పుడు టిపిసిసి ఉపాధ్యాక్షురాలిగా నియామక పత్రాన్ని అందుకున్నానని అన్నారు.ఈ గుర్తింపు కార్యకర్తలు ఇచ్చిన గౌరవంగా భావిస్తూ పార్టీ జెండాను తన భుజస్కంధాలపై మోస్తూ , కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని పేర్కొన్నారు. పార్టీలో తనకు గౌరవమైన హోదాను కల్పించినందుకు జాతీయ,రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సందేశాన్ని వీక్షించిన రైతులు,




**జన సముద్రం న్యూస్, భీమారం జూన్ 25:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరానికి 6000 ఇస్తామన్న హామీ ప్రకారం రైతులకు రైతు భరోసా నిధులు జమ చేసినట్టు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలియజేశారు, వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భీమారం మండలంలో 483 మంది రైతులకు రైతు భరోసా కింద 6 కోట్ల 59 లక్షల రూపాయలను జమ చేయడం జరిగిందని అన్నారు,
కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, భీమారం మండలం వ్యవసాయ అధికారి సుధాకర్, అరుణ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు

# 70 వ బ్యాంకు డే వేడుకలు



**జనసముద్రం న్యూస్ , జూన్ 25,దేవరకొండ:**
ఉదయం 9 గంటల 30 నిమిషాలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు బ్యాంకు డే సందర్భంగా రక్తదాన దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు, దేవరకొండ మల్లె పెల్లి నాంపల్లి గుడిపల్లి మల్లె పెల్లి చెరుకుపల్లి పులిచర్ల సిబ్బందితో కార్యక్రమం చేపట్టడం జరిగినది. రక్తదాన శిబిరానికి 72 మంది విచ్చేసి రక్త దానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని నల్గొండ రీజనల్ మేనేజర్ కే శివ కృష్ణ బాబు, సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్, ఏస్బిఐ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏన్విటీ,సీఎం ఫణీంద్ర, కామ్రేడ్స్ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ దానాలల్ల రక్తదానం చాలా గొప్పదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 సంవత్సరాల నుండి కష్టమర్స్ కి ఎన్నో సేవలు అందించిందని. ఎంతో మందిని అభివృద్ధిలోకి తీసుకు వచ్చిందని, రైతులని ఆదుకుందని, విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్స్ ఇచ్చి వారి భవిష్యత్తుకి పూల దారి వేయడం జరిగిందని , సమాజసేవ కార్యక్రమాలలో కూడా ముందుంటుందని ,ఈ రక్తదాన శిబిరాలు గర్భిణీ స్త్రీలకు ఆక్సిడెంట్ అయినవాళ్లకు ప్రాణాపాయంలో ఉన్నవాళ్లకు ఎంతో మందికి ఉపయోగపడుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా రక్తదానం చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు, ఈ రక్తదాన శిబిరాలు దేశవ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిందని తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చరణ్, శ్రీనివాస్, పండు నాయక్, శ్రీరామచంద్రమూర్తి, జయప్రకాష్, సీనయ్య ,సాయి, డిఏస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండ్ర సుజిత్, తాళ్ల సురేష్ ,వెంకట్, రాజకుమార్, ప్రవీణ్, చక్రపాణి, శ్రీకాంత్ ,వెంకటేష్ ,
శివ, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నా ఏన్విటీ

# సిఈఐఆర్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేసిన చొప్పదండి ఎస్సై

**చొప్పదండి(జనసముద్రం న్యూస్)జూన్ 25**



చొప్పదండి పట్టణానికి చెందిన కళ్లెం బాపురెడ్డి, పులిపాక ప్రభాకర్ తమ సెల్‌ఫోన్లను గత నెలలో ఒకరు, ఈ నెలలో ఒకరు పోగుట్టుకున్నారు. ఇట్టి విషయంపై చొప్పదండి పోలీసులకు పిర్యాదు ఇవ్వగా సిఈఐఆర్ పోర్టల్ ద్వార పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గుర్తించి తేది: 24.06.2025 నాడు ఇద్దరికి చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి మరియు ఏ ఎస్ఐ సమ్మయ్యలు అందచేసారు. ఈ సందర్భంగా టెక్ టీమ్ మహిళా కానిస్టేబుల్ శ్రీజను ఎస్ఐ అభినందించారు. ఎవరైన తమయొక్క సెల్‌ఫోన్ పొగుట్టుకుంటే స్థానిక పోలీసులకు పిర్యాదు చేయాలనీ సిఈఐఆర్ పోర్టల్ ద్వార పోగొట్టుకున్న ఫోన్ ను గుర్తించి వారికి అప్పగిస్తామని ఎస్ఐ నరేష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**జనసముద్రం న్యూస్ జూన్ 25,(ఖానాపూర్ నియోజకవర్గం)**
మంగళవారం రోజున హైదరాబాదులోని గాంధీ భవనంలో జరిగిన టీపీసీసీ పీఏసి సమావేశంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గ, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.తనపై నమ్మకం ఉంచి మరోసారి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృత్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు సభ్యులు తదితరులు ఉన్నారు.

# మహా-బాద్ టౌన్ లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకంచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్ 25**




మహా-బాద్ టౌన్ లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య 9 రోజుల్లో 9000 కోట్లు 70 లక్షల మంది రైతన్నలకు రైతు భరోసా నిధులను జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా మహా-బాద్ టౌన్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగింది
ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు కూడా తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాంతమ్మ ఆలయం వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలి,



**జన సముద్రం న్యూస్, భీమారం జూన్ 25:**
మంచిర్యాల-చెన్నూరు ప్రధాన రహదారిలో భీమారం వద్ద గల మాంతమ్మ దేవాలయం వద్ద ఆర్టీసీ బస్సులను ఆపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ కు మంగళవారం రోజున మంచిర్యాల లోవినతిపత్రం అందజేశారు,
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కుల నరేష్,మెండేమల్లేష్‌యాదవ్,తోటశ్రీరాములు,పాల్గొన్నారు